02-11-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - స్మృతి రూపీ ఔషధముతో స్వయాన్ని సదా నిరోగిగా తయారుచేసుకోండి, స్మృతి మరియు స్వదర్శన చక్రాన్ని తిప్పే అలవాటు చేసుకున్నట్లయితే వికర్మాజీతులుగా అవుతారు"**

ప్రశ్న:- ఏ పిల్లలకైతే తమ ఉన్నతి గురించి సదా ఆలోచన ఉంటుందో, వారి గుర్తు ఏమిటి?

జవాబు:- వారి ప్రతి కర్మ సదా శ్రీమతము ఆధారంగా ఉంటుంది. తండ్రి శ్రీమతము ఏమిటంటే - పిల్లలూ, దేహాభిమానములోకి రాకండి, స్మృతి యాత్ర యొక్క చార్టును పెట్టండి. తమ లెక్కల యొక్క ఖాతాను పెట్టండి. చెక్ చేసుకోండి - ఎంత సమయం మేము తండ్రి స్మృతిలో ఉన్నాము, ఎంత సమయం ఇతరులకు అర్థం చేయించాము?

పాట:- నీవు ప్రేమ సాగరుడవు... (తూ ప్యార్ కా సాగర్ హై...)

ఓం శాంతి. ఇక్కడ కూర్చున్నప్పుడు తండ్రి స్మృతిలో కూర్చోవాలి. అనేకమందిని మాయ స్మృతి చేయనివ్వదు ఎందుకంటే దేహాభిమానులుగా ఉన్నారు. కొందరికి మిత్ర-సంబంధీకులు, మరికొందరికి ఆహార-పానీయాలు మొదలైనవి గుర్తుకొస్తూ ఉంటాయి. ఇక్కడకు వచ్చినప్పుడు తండ్రిని ఆహ్వానించాలి. ఏ విధంగా లక్ష్మికి పూజ జరిగినప్పుడు లక్ష్మిని ఆహ్వానిస్తారు, నిజానికి లక్ష్మి ఏమీ రారు, మాటవరుసకు అలా అనడం జరుగుతుంది. అలా మీరు కూడా తండ్రిని స్మృతి చేయండి లేక ఆహ్వానించండి, ఏదైనా విషయం ఒక్కటే. స్మృతి ద్వారానే వికర్మలు వినాశనమవుతాయి. వికర్మలు ఎన్నో చేసి ఉన్నారు కావున ధారణ జరుగదు, అందువలనే తండ్రిని కూడా స్మృతి చేయలేరు. ఎంతగా తండ్రిని స్మృతి చేస్తారో అంతగా వికర్మాజీతులుగా అవుతారు, ఆరోగ్యం లభిస్తుంది. వాస్తవానికి ఇది చాలా సహజము కానీ మాయ మరియు గతంలో చేసిన వికర్మలు ఆటంకాలను కలిగిస్తాయి. తండ్రి అంటారు, మీరు అర్థకల్పం అయథార్థ స్మృతిని చేసారు. ఇప్పుడైతే ప్రాక్టికల్ గా ఆహ్వానిస్తారు ఎందుకంటే వారు రానున్నారు, మురళీని వినిపించనున్నారు అని మీకు తెలుసు. కానీ ఈ స్మృతి అనేది అలవాటుగా అయిపోవాలి. సదా నిరోగులుగా తయారుచేసేందుకు సర్జన్ మందును ఇస్తున్నారు - నన్ను స్మృతి చేయండి. అప్పుడు మీరు వచ్చి నన్ను కలుసుకుంటారు. నన్ను స్మృతి చేయడం ద్వారానే వారసత్వాన్ని పొందుతారు. తండ్రిని మరియు మధురమైన ఇంటిని స్మృతి చేయాలి. ఎక్కడికైతే వెళ్ళేది ఉందో, దానిని బుద్ధిలో ఉంచుకోవాలి. తండ్రే ఇక్కడకు వచ్చి సత్యమైన సందేశాన్ని ఇస్తారు, ఇంకెవ్వరూ ఈశ్వరుని సందేశాన్ని ఇవ్వరు. వారైతే ఇక్కడ స్టేజ్ పై పాత్రను అభినయించేందుకు వస్తారు మరియు ఈశ్వరుడిని మర్చిపోతారు. ఈశ్వరుని గురించి తెలియదు. వారిని వాస్తవానికి సందేశకులు, మెసెంజర్లు అని అనలేరు. మనుష్యులు ఈ పేర్లను పెట్టారు. వారు ఇక్కడకు వస్తారు, వారు వారి పాత్రను అభినయించాలి. మరి స్మృతి ఎలా చేయగలరు? పాత్రను అభినయిస్తూ పతితులుగా అవ్వాల్సిందే, మళ్ళీ అంతిమంలో పావనులుగా అవుతారు. పావనంగానైతే తండ్రియే వచ్చి తయారుచేస్తారు. తండ్రి స్మృతి ద్వారానే పావనులుగా అవ్వాలి. తండ్రి అంటారు, పావనులుగా అయ్యేందుకు ఒకే ఉపాయము ఉంది - దేహ సహితంగా దేహ సంబంధాలేవైతే ఉన్నాయో, వాటిని మర్చిపోవాలి.

ఆత్మనైన నాకు - స్మృతి చేయాలి అనే ఆజ్ఞ లభించింది అని మీకు తెలుసు. ఈ ఆజ్ఞపై నడిస్తేనే ఆజ్ఞాకారులుగా పిలువబడతారు. ఎవరెంత పురుషార్థం చేస్తే అంత ఆజ్ఞాకారులు అయినట్లు. తక్కువగా స్మృతి చేస్తే తక్కువ ఆజ్ఞాకారులు. ఆజ్ఞాకారులు పదవి కూడా ఉన్నతమైనది పొందుతారు. తండ్రి ఆజ్ఞ ఏమిటంటే - ఒకటి తండ్రినైన నన్ను స్మృతి చేయండి, రెండు జ్ఞానాన్ని ధారణ చేయండి. స్మృతి చేయకపోతే శిక్షలు ఎన్నో అనుభవించవలసి ఉంటుంది. స్వదర్శన చక్రాన్ని తిప్పుతూ ఉన్నట్లయితే ఎంతో ధనము లభిస్తుంది. భగవానువాచ - నన్ను స్మృతి చేయండి మరియు స్వదర్శన చక్రాన్ని తిప్పండి అనగా డ్రామా ఆదిమధ్యాంతాలను తెలుసుకోండి. నా ద్వారా నన్ను కూడా తెలుసుకోండి మరియు సృష్టి ఆదిమధ్యాంతాల చక్రాన్ని కూడా తెలుసుకోండి. రెండు విషయాలూ ముఖ్యమైనవి. వీటి పట్ల అటెన్షన్ పెట్టాలి. శ్రీమతముపై పూర్తి అటెన్షన్ పెట్టినట్లయితే ఉన్నత పదవిని పొందుతారు. దయార్ద్ర హృదయులుగా అవ్వాలి, అందరికీ దారి తెలియజేయాలి, కళ్యాణము చేయాలి. మిత్ర-సంబంధీకులు మొదలైనవారిని సత్యమైన యాత్రకు తీసుకువెళ్ళేందుకు యుక్తిని రచించాలి. అవి దైహికమైన యాత్రలు, ఇది ఆత్మిక యాత్ర. ఈ ఆత్మిక జ్ఞానం ఇంకెవ్వరి వద్ద లేదు, అదంతా శాస్త్రాల ఫిలాసఫీ. ఇది ఆధ్యాత్మిక ఆత్మిక జ్ఞానము. పరమ ఆత్మ ఆత్మలకు అర్థం

చేయించి తిరిగి తీసుకువెళ్ళేందుకే ఈ జ్ఞానాన్ని ఇస్తారు.

ఎంతోమంది పిల్లలు ఇక్కడకు వచ్చి కూర్చున్నప్పుడు ఏదో తప్పదన్నట్లు కూర్చుంటారు. తమ స్వ ఉన్నతి గురించి ఎటువంటి ఆలోచన లేదు. దేహాభిమానము ఎంతగానో ఉంది. దేహి-అభిమానులుగా అయినట్లయితే దయార్ధ్ర హృదయులుగా అవుతారు, శ్రీమతంపై నడుస్తారు. దేహాభిమానములో ఉన్నవారు ఆజ్ఞాకారులుగా లేరు. తండ్రి అంటారు, మీ చార్టు వ్రాయండి - ఎంత సమయం స్మృతి చేసాము? ఏయే సమయాలలో స్మృతి చేసాము అని? ఇంతకుముందు చార్టు వ్రాసేవారు. అచ్చా, బాబా వద్దకు పంపించకపోయినా చార్టును మీ వద్దనైనా పెట్టుకోండి. మేము లక్ష్మిని వరించేందుకు యోగ్యంగా అయ్యామా? అని మీ ముఖాన్ని చూసుకోవాలి. వ్యాపారస్థులు తమ వద్ద లెక్కల ఖాతాను ఉంచుకుంటారు, కొందరు వ్యక్తులైతే తమ రోజంతటి దినచర్యను వ్రాసుకుంటారు. అలా వ్రాసుకునే అలవాటు ఉంటుంది. ఎంత సమయం మేము బాబా స్మృతిలో ఉన్నాము? ఎంత సమయం ఎవరికి అర్థం చేయించాము అంటూ ఈ లెక్కాపత్రాన్ని వ్రాయడం చాలా మంచి విషయము. ఇటువంటి చార్టు పెట్టుకున్నట్లయితే చాలా ఉన్నతి జరుగుతుంది. ఇలా-ఇలా చేయండి అని తండ్రి సలహాను ఇస్తారు. పిల్లలు తమ ఉన్నతి చేసుకోవాలి. ఎవరైతే మాలలోని మణులుగా అవుతారో వారు ఎంతో పురుషార్థం చేయాలి. తండ్రి అంటారు - బ్రాహ్మణుల మాల ఇప్పుడు తయారవ్వదు, ఎప్పుడైతే రుద్రమాల తయారవుతుందో అప్పుడు అంతిమంలో తయారవుతుంది. బ్రాహ్మణుల మాలలోని మణులు మారుతూ ఉంటారు. ఈ రోజు ఎవరైతే 3-4 నంబరులో ఉన్నారో, రేపు వారు చివరి నంబరులోకి వెళ్ళిపోతారు. ఎంత తేడా వచ్చేస్తుంది. ఎవరైనా పడిపోతే ఇక దుర్గతిని పొందుతారు. మాల నుండైతే ఎలాగూ వెళ్ళిపోతారు, ప్రజలలో కూడా పూర్తిగా చండాలురుగా అవుతారు. ఒకవేళ మాలలో స్మరించబడాలనుకుంటే దాని కొరకు చాలా శ్రమ చేయాల్సి ఉంటుంది. తమ ఉన్నతిని ఎలా చేసుకోవాలి - అన్న విషయంలో బాబా చాలా మంచి సలహాను ఇస్తారు. ఈ మాట అందరి కోసము చెప్తారు. ఎవరైనా మూగవారైనా సరే, వారు సైగలతో ఇతరులకు తండ్రి స్మృతిని ఇప్పించవచ్చు. వారు మాట్లాడేవారికన్నా కూడా ఉన్నతిలోకి వెళ్ళవచ్చు. అంధులుగా, కాళ్ళు లేనివారిగా, ఎలా ఉన్నా సరే, వారు ఆరోగ్యంగా ఉన్నవారికన్నా కూడా ఉన్నత పదవిని పొందవచ్చు. క్షణంలో సూచనను ఇవ్వడం జరుగుతుంది. క్షణంలో జీవన్ముక్తి అని అంటూ ఉంటారు కదా. తండ్రికి చెందినవారిగా అయ్యారంటే వారసత్వం తప్పకుండా లభిస్తుంది. ఆ తర్వాత అందులో పదవులు తప్పకుండా నంబరువారుగా ఉంటాయి. పిల్లలు జన్మించడంతోనే వారసత్వానికి హక్కుదారులుగా అవుతారు. ఇక్కడ ఆత్మలైన మీరు పురుష్. కావున తండ్రి నుండి వారసత్వపు హక్కును తీసుకోవాలి. మొత్తం ఆధారమంతా పురుషార్థంపైనే ఉంది. అప్పుడు కల్పక్రితము కూడా ఈ విధంగానే పురుషార్థం చేసాము అని అంటారు. ఇది మాయతో చేసే బాక్సింగ్. పాండవులకే మాయా రావణుడితో యుద్ధము జరుగుతుంది. కొందరు పురుషార్థం చేసి విశ్వాధిపతులుగా, ద్వికిరీటధారులుగా అవుతారు, కొందరు ప్రజలలో కూడా నౌకరులుగా అవుతారు. అందరూ ఇక్కడే చదువుతున్నారు. రాజధాని స్థాపన అవుతోంది, అటెన్షన్ తప్పకుండా ముందు ఉన్న మణుల వైపుకే వెళ్తుంది. 8 రత్నాలు ఎలా నడుచుకుంటున్నారు అనేది పురుషార్థం ద్వారా తెలుస్తుంది. వీరు అంతర్యామి, అందరిలో ఏముందో తెలుసుకుంటారు అని కాదు. అలా కాదు, అంతర్యామి అనగా సర్వమూ తెలిసినవారు. ప్రతి ఒక్కరి హృదయంలో ఏముందో కూర్చొని తెలుసుకుంటారని కాదు. సర్వమూ తెలిసినవారు అనగా నాలెడ్జ్ ఫుల్. వారు సృష్టి ఆదిమధ్యాంతాలు తెలిసినవారు. అంతేకానీ ఒక్కొక్కరి హృదయాన్ని కూర్చొని చదువుతారా. నన్ను థాట్ రీడర్ (ఇతరుల ఆలోచనలు చదివేవాడిని) అనుకుంటున్నారా? నేను సర్వమూ తెలిసినవాడిని అనగా నాలెడ్జ్ ఫుల్. భూత, భవిష్యత్, వర్తమానాలనే సృష్టి ఆదిమధ్యాంతాలు అంటారు. ఈ చక్రము ఎలా రిపీట్ అవుతుందో, ఆ రిపిటిషన్ గురించి నాకు తెలుసు. ఆ జ్ఞానాన్ని పిల్లలైన మీకు చదివించడానికి వస్తాను. ఎవరు ఎంత సేవ చేస్తున్నారు, ఎంత చదువుతున్నారు అనేది ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోగలరు. బాబా ఒక్కొక్కరి గురించి కూర్చొని తెలుసుకుంటారని కాదు. బాబా ఈ వ్యాపారాన్నే చేస్తారా ఏమిటి. వారు సర్వమూ తెలిసినవారు, మనుష్య సృష్టికి బీజరూపుడు, నాలెడ్జ్ ఫుల్. మనుష్య సృష్టి ఆదిమధ్యాంతాల గురించి మరియు ముఖ్యమైన పాత్రధారుల గురించి తెలుసు అని అంటారు. మిగిలిన రచన అయితే ఎంతో ఉంది. సర్వమూ తెలిసినవారు అన్న ఈ పదమైతే పురాతనమైనది. నాకు ఏ జ్ఞానమైతే తెలుసో దానిని మీకు చదివిస్తాను, అంతేకానీ మీరు ఏమేమి చేస్తున్నారు అనేది రోజంతా కూర్చొని చూస్తానా? నేను సహజ రాజయోగాన్ని మరియు జ్ఞానాన్ని నేర్పించడానికి వస్తాను. తండ్రి అంటారు, పిల్లలైతే ఎంతోమంది ఉన్నారు, నేను పిల్లల ఎదురుగా ప్రత్యక్షమై ఉన్నాను, కార్యవ్యవహారమంతా పిల్లలతోనే ఉంది. ఎవరైతే నాకు పిల్లలుగా అవుతారో వారికి నేను తండ్రిని. అయితే, వారు సొంత పిల్లలా లేక సవతి పిల్లలా అన్నది నేను అర్థం చేసుకోగలను. ప్రతి ఒక్కరూ చదువుకుంటున్నారు. శ్రీమతమనుసారంగా కర్మలలోకి రావాలి, కళ్యాణకారులుగా అవ్వాలి. బృహస్పతి వారాన్ని వృక్షపతి వారం అని కూడా అంటారని పిల్లలైన మీకు తెలుసు. వారు వృక్షపతి కూడా మరియు శివుడు కూడా,

ఇరువురూ ఒక్కరే. గురువారం రోజున పిల్లలను స్కూల్లో కూర్చోబెడతారు. ఏ విధంగా సోమనాథుని రోజు సోమవారము, శివబాబా సోమరసాన్ని తాగిస్తారు. నిజానికి వారి పేరు శివ, కానీ చదివిస్తారు కావున సోమనాథుడు అని అన్నారు. రుద్రుడు అని కూడా సోమనాథుడినే అంటారు. రుద్రజ్ఞాన యజ్ఞాన్ని రచించారు కావున జ్ఞానాన్ని వినిపించేవారిగా అయినట్లు. వారికి ఎన్నో పేర్లు పెట్టారు. కావున వాటిని వివరించడం జరుగుతుంది. ప్రారంభం నుండి ఈ ఒక్క యజ్ఞమే కొనసాగుతుంది, మొత్తం పాత సృష్టి యొక్క సామాగ్రి అంతా ఈ యజ్ఞంలో స్వాహా అవ్వనున్నదని ఎవరికీ తెలియదు. మనుష్యులెవరైతే ఉన్నారో, మిగిలినవేవైతే ఉన్నాయో, అన్నీ తత్వాల సహితంగా పరివర్తన అవ్వనున్నాయి. ఇదంతా కూడా పిల్లలు చూడనున్నారు, చూసేవారు గొప్ప మహావీరులై ఉండాలి. ఏమి జరిగినా సరే, వారిని మర్చిపోకూడదు. మనుష్యులైతే అయ్యో-అయ్యో అంటూ ఆర్తనాదాలు చేస్తూ ఉంటారు. మొట్టమొదటైతే ఇలా అర్థం చేయించాలి - కొద్దిగా ఆలోచించండి, సత్యయుగంలో ఒక్క భారత్ యే ఉండేది, మనుష్యులు చాలా కొద్దిమందే ఉండేవారు, ఒకే ధర్మం ఉండేది, ఇప్పుడు కలియుగాంతములో ఎన్ని ధర్మాలు ఉన్నాయి! ఇవి ఎంతవరకు కొనసాగుతాయి? కలియుగం తర్వాత తప్పకుండా సత్యయుగం వస్తుంది. ఇప్పుడు సత్యయుగ స్థాపనను ఎవరు చేస్తారు? రచయిత అయితే ఒక్క తండ్రే. సత్యయుగ స్థాపన మరియు కలియుగ వినాశనము జరుగుతుంది. ఈ వినాశనము ఎదురుగా నిలబడి ఉంది. ఇప్పుడు మీకు తండ్రి ద్వారా భూత, భవిష్యత్, వర్తమానాల జ్ఞానము లభించింది. ఈ స్వదర్శన చక్రాన్ని తిప్పాలి. తండ్రిని మరియు తండ్రి రచనను స్మృతి చేయాలి. ఇది ఎంత సహజమైన విషయము.

పాట:- నీవు ప్రేమ సాగరుడవు... చిత్రాలలో జ్ఞానసాగరుడు, ఆనందసాగరుడు అని రాస్తారు, అందులో ప్రేమసాగరుడు అన్న పదము తప్పకుండా ఉండాలి. తండ్రి మహిమ పూర్తిగా వేరు. సర్వవ్యాపి అని అనడంతో మహిమ అంతటినీ సమాప్తం చేసేస్తారు. కావున ప్రేమసాగరుడు అన్న పదాన్ని తప్పకుండా వ్రాయాలి, ఇది అనంతమైన తల్లి-తండ్రుల ప్రేమ, దీని గురించే - మీ కృపతో సుఖపు ఖజానా అని గానం చేస్తారు, కానీ ఏమీ తెలియదు. ఇప్పుడు తండ్రి అంటారు - మీరు నన్ను తెలుసుకోవడం ద్వారా సర్వమునూ తెలుసుకుంటారు. నేనే సృష్టి ఆదిమధ్యాంతాల జ్ఞానాన్ని అర్థం చేయిస్తాను. ఒక్క జన్మ విషయము కాదు, మొత్తం సృష్టి యొక్క భూత, భవిష్యత్, వర్తమానాల గురించి వారికి తెలుసు. మరి బుద్ధిలోకి ఎంతగా రావాలి. ఎవరైతే దేహీ-అభిమానులుగా అవ్వరో వారికి ధారణ కూడా జరగదు. మొత్తం కల్పమంతా దేహాభిమానము కొనసాగింది. సత్యయుగంలో కూడా పరమాత్ముని జ్ఞానము ఉండదు. ఇక్కడకు పాత్రను అభినయించేందుకు వస్తారు మరియు పరమాత్మ జ్ఞానాన్ని మర్చిపోతారు. ఆత్మ ఒక శరీరాన్ని వదిలి ఇంకొకటి తీసుకుంటుంది అనైతే అర్థం చేసుకుంటారు. కానీ అక్కడ దుఃఖం యొక్క విషయం ఉండదు. జ్ఞానసాగరుడు, ప్రేమసాగరుడు - ఇది తండ్రి మహిమ. మన్మనాభవ, మధ్యాజీభవ - అనేది ఒక బిందువు. ఇది లభించడంతో మనం విషయసాగరం నుండి క్షీరసాగరంలోకి వెళ్ళిపోతాము. స్వర్గంలో పాల నదులు, నేతి నదులు ప్రవహిస్తాయి అని అంటారు కదా. ఇదంతా మహిమ. అంతేకానీ పాలు, నేతి నదులు ఏమైనా ఉంటాయా. వర్షం నుండైతే నీరు వస్తుంది. మరి నెయ్యి ఎక్కడ నుండి వస్తుంది! ఇది అక్కడి గొప్పతనానికి గుర్తుగా చెప్పారు. స్వర్గము అని దేనినంటారో కూడా మీకు తెలుసు. అజ్మీరులో మోడల్ ఉంది కానీ ఏమీ అర్థం చేసుకోరు. మీరు ఎవరికైనా అర్థం చేయిస్తే వెంటనే అర్థం చేసుకుంటారు. ఎలాగైతే తండ్రికి ఆదిమధ్యాంతాల జ్ఞానముందో అలాగే పిల్లలైన మీ బుద్ధిలో కూడా తిరగాలి. తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి, ఏక్యురేట్ మహిమను వినిపించాలి, వారి మహిమ అపారమైనది. అందరూ ఒకే విధంగా ఉండరు. ప్రతి ఒక్కరికీ తమ-తమ పాత్ర లభించి ఉంది. ముమ్ముందు చూస్తారు, దివ్యదృష్టిలో బాబా ఏదైతే చూపించారో అది మళ్ళీ ప్రత్యక్షంగా జరుగనున్నది. స్థాపన మరియు వినాశనం యొక్క సాక్షాత్కారాలను చేయిస్తూ ఉంటారు. అర్జునుడికి కూడా దివ్యదృష్టి ద్వారా సాక్షాత్కారము చేయించారు, ఆ తర్వాత ప్రత్యక్షంగా చూసారు. మీరు కూడా ఈ కనుల ద్వారా వినాశనాన్ని చూస్తారు. వైకుంఠము యొక్క సాక్షాత్కారాలు జరిగాయి, ఎప్పుడైతే ప్రత్యక్షంగా చూస్తారో అప్పుడిక సాక్షాత్కారాలు సమాప్తమైపోతాయి. ఎంత మంచి-మంచి విషయాలను అర్థం చేయిస్తారు. వీటిని పిల్లలు ఇతరులకు అర్థం చేయించాలి - సోదరీ-సోదరులారా, మీరు వచ్చి ఇటువంటి తండ్రి నుండి ఈ జ్ఞాన-యోగాల ద్వారా వారసత్వాన్ని తీసుకోండి అని.

తండ్రి ఆహ్వాన పత్రాన్ని కరక్ట్ చేస్తున్నారు. తనువు, మనస్సు, ధనములతో ఈశ్వరీయ సేవలో ఈ కార్యార్థము ఉపస్థితులై ఉన్నాము అని కింద సంతకం చేస్తారు. ముమ్ముందు మహిమ అయితే వెలువడనున్నది. కల్పపూర్వము ఎవరైతే వారసత్వాన్ని తీసుకున్నారో, వారు రావాల్సిందే. కష్టపడాలి. ఆ తర్వాత సంతోషపు పాదరసం పైకెక్కుతూ-పైకెక్కుతూ స్థిరమైపోతుంది. అప్పుడిక ఘడియ-ఘడియా వాడిపోరు. తుఫానులైతే ఎన్నో వస్తాయి,

వాటిని దాటాలి. శ్రీమతంపై నడుస్తూ ఉండండి. వ్యవహారాలు కూడా చేయాలి. ఎప్పటివరకైతే సేవా ఋజువును ఇవ్వరో అప్పటివరకూ బాబా ఈ సేవలో పెట్టలేరు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. శ్రీమతముపై పూర్తి అటెన్షన్ పెట్టి తమ మరియు ఇతరుల కళ్యాణము చేయాలి. అందరికీ సత్యమైన యాత్రను చేయించాలి, దయార్ద్ర హృదయులుగా అవ్వాలి.

2. తండ్రి యొక్క ప్రతి ఆజ్ఞను పాటించాలి. స్మృతి మరియు సేవ యొక్క చార్టును తప్పకుండా పెట్టాలి. స్వదర్శన చక్రాన్ని తిప్పాలి.

వరదానము:- సత్యమైన హృదయంతో తండ్రిని సంతుష్టపరిచే రహస్యయుక్త, యుక్తియుక్త, యోగయుక్త భవ

బాప్ దాదా టైటిల్స్ - మనసున్నవారు, హృదయాభిరాముడు. ఎవరైతే సత్యమైన హృదయము కల పిల్లలు ఉంటారో వారిపై స్వామి రాజీ అవుతారు. హృదయముతో తండ్రిని స్మృతి చేసేవారు సహజముగానే బిందురూపులుగా అవ్వగలరు. వారు తండ్రి యొక్క విశేష దీవెనలకు పాత్రులుగా అవుతారు. సత్యతా శక్తితో సమయమనుసారంగా వారి బుద్ధి యుక్తియుక్తమైన, యథార్థమైన కార్యాన్ని స్వతహాగానే చేస్తుంది. భగవంతుడిని సంతుష్టపరిచారు కావున ప్రతి సంకల్పము, మాట మరియు కర్మ యథార్థంగా ఉంటాయి. వారు రహస్యయుక్తులుగా, యుక్తియుక్తులుగా, యోగయుక్తులుగా అవుతారు.

స్లోగన్:- తండ్రి ప్రేమలో సదా లీనమై ఉన్నట్లయితే అనేక రకాల దుఃఖాలు మరియు మోసాల నుండి రక్షింపబడతారు.